ప్రజాశక్తి
శుక్రవారం 23 ఆగస్టు 2024
5
విజయనగరం

మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నల్లనయ్య

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పి.నల్లనయ్య నియమితులయ్యారు. రాష్ట్రంలో 24 మంది కమిషనర్ల బదిలీల్లో భాగంగా విశాఖపట్టణం మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీగా పని చేస్తున్న ఆయనను ఇక్కడ కమిషనర్‌గా బదిలీ చేస్తూ మున్సిపల్ , పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం విజయనగరం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎం.మల్లయ్య నాయుడును తదుపరి ఆదేశాల వచ్చే వరకు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు రిపోర్టు చేయాలని ఆదేశించారు.

పంచాయతీల ఆమోదంతోనే ఉపాధి పనులు



- నేడు జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు
- ప్రజల సమక్షంలోనే పనుల ఎంపిక
- మార్గదర్శకాల అమలుకు మరోసారి కసరత్తు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలుకు పంచాయతీరాజ్ శాఖ మరోసారి కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రతి పనికీ పంచాయతీల ఆమోదం తప్పనిసరి చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. ఈనేపథ్యంలో ఈనెల 23న జిల్లా వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లోనూ గ్రామసభలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాటు ఇప్పటికే జరిగాయి. గ్రామ సభల ఆమోదంతోనే పనులు చేపట్టాలన్న నిబంధన అమలు జరిగితే ఆయా గ్రామాల్లోని పెత్తందారులు, బినామీల ఏకపక్ష నిర్ణయాలకు కొంతలో కొంతైనా బ్రేకు పడే అవకాశం ఉంటుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

వామపక్షాల ఒత్తిడితో 2005లో అప్పటి యుపిఎ-1 ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని రూపొందించిన విషయం విధితమే. దీని అమలులో విజయనగరం జిల్లా ముందంజలో ఉంటోంది. జిల్లాలో వలసల నివారణకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఈ పథకం ఆలంబనగా నిలుస్తోంది. ఏటా జిల్లాలో ఎక్కువ మంది పనిదినాలను ఉపయోగించుకోవడమే ఇందుకు నిదర్శనం. జిల్లాలో సుమారు 3,82,000 జాబ్‌కార్డులు ఉన్నాయి. పనిదినాలను ఉపయోగించుకుంటున్న జిల్లాల్లో నాటి నుంచి నేటి వరకు అగ్రస్థానంలో ఉంటోంది. ఈ సంగతి కాస్త అటుంచితే, గ్రామాల్లో ఏయే పనులు చేపట్టాలన్న విషయంలో గ్రామంలో పెత్తందారులు లేదా సర్పంచుల బినామీదారులు ఆడిందే ఆట పాడిందే పాటగా ఉంటోంది. మెజార్టీ గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉంది. దీంతో, కూలీలకు 100రోజుల పని గ్యారెంటీగా దొరుకుతున్నప్పటికీ చేపట్టిన పనులు నిరుపయోగంగానూ, కొన్ని చోట్ల ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టే విధంగా ఉన్నాయి. లేదా కొందరు వ్యక్తులకు ఉపయోగపడే విధంగాను ఉన్నాయి. ఇటువంటి పరిస్థితికి చెక్‌పెట్టేందుకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ గ్రామ సభల తీర్మాణంతోనే పనులు చేపట్టాలన్న నిబంధన తప్పనిసరిగా అమలు చేయాలని ఇటీవల ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 775 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఈ సభలు జరగనున్నాయని అధికారులు చెప్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో చాటింపులు కూడా వేసినట్టుగా సమాచారం. వాస్తవానికి ఈ నిబంధన కొత్తదేమీ కాదు. అర్హులైన కుటుంబాలన్నింటికీ జాబ్‌కార్డులు ప్రభుత్వం మంజూరు చేయాలి. అడిగిన వెంటనే పని కల్పించాలి. వారంలోపే కూలి డబ్బులు చెల్లించాలి. 14రోజుల్లోపు పని కల్పించకపోతే కార్డుదారుడికి నష్టపరిహారం కూడా చెల్లించాలి. ఇలా అనేక నిబంధనలు ఉపాధి చట్టంలో ఉన్నాయి. వీటిలో గ్రామ సభల ఆమోదంతోనే పనులు చేపట్టాలన్న నిర్ణయం తప్పనిసరిగా అమలు చేయాలని మంత్రి ప్రతినిబూదం మంచిదే కానీ, ఈ చట్టం అమలులో అనేక లోటుపాట్లు ఉన్నాయి.

కూలీలకు తప్పని కష్టనష్టాలు

పథకం అమల్లోకి వచ్చినప్పటి నుంచీ సొంతంగా పార, గునపం, తట్టలు తెచ్చుకున్నందుకు గాను రోజుకు రూ.5 చొప్పున అద్దె చెల్లించేవారు. మార్చి ఏప్రిల్, మేనెలల్లో ప్రతి కూలీకి వారానికి రూ.20 చొప్పున వేసవి అలవెన్స్‌లు అదనంగా అందేవి. పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు, నీడ సదుపాయం కల్పించేందుకు కూడా నిధులు కేటాయించేవారు. గత ఏడాది నుంచి కేంద్ర ప్రభుత్వం ఈ సదుపాయాలన్నీ రద్దుచేసింది. దీనిపై అధికారులను ప్రశ్నించగా గతంలో స్టేట్ సర్వర్ సెంటర్ (ఎస్‌టిసి)లో అద్దెలు, అలవెన్సుల నమోదుకు అవకాశం ఉండేదని, ఎస్‌టిసి స్థానంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎన్‌ఐసి సాఫ్ట్‌వేర్‌లో వాటి నమోదు అవకాశం లేదని చెబుతున్నారు. ఫలితంగా కూలీలు మండుటెండలో పనులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. గత ఏడాది నుంచి రెండుపూటలా ఉదయం 6 గంటల నుంచి 10:30 గంటల వరకు, సాయంత్రం 4గంటల నుంచి 6.30గంటల వరకు పని చేయాల్సివస్తోంది. గత ఏడాది రోజుకు రూ.272 చొప్పున కూలిరేటు నిర్ణయించగా ఆచరణలో కూలీల చేతికి రూ.250 మించి అందే పరిస్థితి లేకుండా పోయింది. ఈ ఏడాది (ఏప్రిల్ 1 నుంచి) కూలిరేటు కేవలం రూ.28 మాత్రమే పెంచారు. అంటే రోజుకు రూ.300 అన్నమాట. కూలిరేటు పెంచిన తరువాత ఇప్పటి వరకు చెల్లింపులు జరగలేదు. కాబట్టి ఎంత అందుతుందో ఇప్పటికీ అర్థం కావడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు కూలీలంతా పనిదినాలను 200 రోజులకు పెంచాలని కోరుతున్నారు. సగటు కుటుంబాల జీవనానికి ఇంత కీలకమైన ఉపాధి పనులకు కేంద్ర ప్రభుత్వ నిబంధనలు దూరం చేస్తున్నాయి. ఉపాధి చట్టానికే తూట్లు పొడుస్తున్నాయి. ఈనేపథ్యంలో కూలీల ఇబ్బందులపై మంత్రి పవన్ కల్యాణ్ కేంద్రంతో పోరాడాల్సి ఉంది.

అవసరాలకు తగినంత ఇసుక సిద్ధం

- అందుబాటులో 50,330 మెట్రిక్ టన్నులు
- ఫిర్యాదులను 18004256014కు తెలపండి : కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్
- వాహనాలను రిజిస్టర్ చేసుకోవాలి : ఎస్‌పి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రజాశక్తి-విజయనగరంకోట

జిల్లా అవసరాలకు తగినంతగా సుమారు 50,330 మెట్రిక్ టన్నుల ఇసుక ప్రస్తుతం సిద్ధంగా ఉందని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. ఇసుక కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్‌పి వకుల్ జిందాల్, జెసి ఎస్.సేతు మాధవన్‌తో కలిసి మాట్లాడారు. ఇసుక సరఫరాకు కన్వేయన్స్ ఛార్జీల కింద మెట్రిక్ టన్నుకు రూ.605 చొప్పున వసూలు చేయాలని జిల్లా స్థాయి ఇసుక కమిటీ నిర్ణయించిందని తెలిపారు. ఇప్పటివరకు బొబ్బిలి, కొత్తవలస, డెంకాడ స్టాక్ పాయింట్ల ద్వారా సుమారు 43,704 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా పారదర్శకంగా సరఫరా చేశామన్నారు. ప్రస్తుతం డెంకాడ, కొత్తవలస వద్ద ఇసుక లేదని, బొబ్బిలిలో మాత్రం సుమారు 50,330 మెట్రిక్ టన్నుల స్టాకు ఉందన్నారు. సెప్టెంబరు 30 వరకు జిల్లాలో సుమారు 50వేల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం ఉంటుందని, ఈ అంచనా ప్రకారం వచ్చే నెలాఖరు వరకు అవసరమైనంత ఇసుక ఇప్పటికే సిద్ధంగా ఉందని వివరించారు. మరో వారం రోజుల్లో వంగర మండలం కొండచాకరాపల్లి వద్ద సువర్ణముఖిలో ఇసుక పూడికలను తొలగిస్తామని, ఇక్కడ లభించే సుమారు 75వేల మెట్రిక్ టన్నుల ఇసుకను డెంకాడ, కొత్తవలస స్టాక్‌పాయింట్లకు తరలిస్తామని వెల్లడించారు. పార్వతీపురం మన్యం జిల్లాకు కూడా బొబ్బిలి నుంచే ఇసుకను సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇసుకను తరలించే వాహనాలను ముందుగానే తప్పనిసరిగా రిజిష్టర్ చేసుకోవాలని తెలిపారు. వాహనాలకు 8 కిలోమీటర్లు వరకు టన్నుకు రూ.355 చొప్పున, ఆ తరువాత 80 కిలోమీటర్లు వరకు టన్నుకు కిలోమీటరుకు రూ.7.05 పైసలు చొప్పున చెల్లించాలని నిర్ణయించిందని తెలిపారు. స్టాక్ పాయింట్లు ఉన్న మండలాల తాశిల్దార్ కార్యాలయం వద్ద ముందుగా ఇసుకను బుక్ చేసుకొని, రిజిష్టర్ చేసుకున్న వాహనాలకు మాత్రమే ఇసుకను లోడ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఒక వ్యక్తికి రోజుకు 20 టన్నుల ఇసుక మాత్రమే సరఫరా చేస్తున్నామన్నారు. ఇసుక సరఫరాకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే, టోల్ ఫ్రీ నెంబరు 18004256014 కు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ ప్రతీ స్టాక్ పాయింట్ వద్దా శుక్రవారం నుంచి చెక్‌పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని, వాహనాలను తనిఖీ చేస్తామని తెలిపారు. ఇవిలేకుండా ఇసుకను తరలించే వాహనాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనధికారికంగా ఇసుకను తరలించినా, అధికంగా లోడుతో ప్రయాణించినా, అనధికారికంగా ఇసుక తవ్వకాలు జరిపినా కఠిన చర్యలు తప్పవని ఎస్‌పి స్పష్టం చేశారు. సమావేశంలో గనులు భూగర్భశాఖ డిడి సూర్యచంద్రరావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మణికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మానాపురం వంతెన ఐదు నెలల్లో పూర్తికావాలి

ప్రజాశక్తి-విజయనగరంకోట

దత్తిరాజేరు మండలం మానాపురం రైల్వేగేటు వద్ద రాయ్‌పూర్ జాతీయ రహదారిపై నిర్మిస్తున్న ఫైవంతెన నిర్మాణం వచ్చే జనవరి నెలాఖరు నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తికావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. గురువారం తన ఛాంబరులో మానాపురం రైల్వే వంతెన నిర్మాణం పనులపై సమీక్షించారు. పనుల పురోగతిపై ఇకపై ప్రతి నెలా నిర్మాణ సంస్థతోను, జాతీయ రహదారుల సంస్థ ఇంజనీర్లతోను సమీక్ష నిర్వహిస్తామన్నారు. నిర్మాణ సంస్థ హామీ ఇచ్చిన విధంగా వచ్చే జనవరి నాటికి నిర్మాణం పనులు పూర్తికానట్లయితే సంస్థను బ్లాక్ లిస్టులో వుంచాలని ప్రభుత్వానికి లేఖ రాస్తామని స్పష్టం చేశారు. వంతెన నిర్మాణం నిర్ణీత గడువులోగా పూర్తిచేయకుండా సాకులు చెబితే సహించేది లేదని చెప్పారు. 2021లో పనులు ప్రారంభించి 2022 నాటికి పూర్తి కావలసి వున్న వంతెన పనులు నేటికీ పూర్తికాకపోవడం పట్ల నిర్మాణ సంస్థపై అసంతృప్తి వ్యక్తంచేశారు. మానాపురం రైల్వే గేటు సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ నిర్మాణ పనుల్లో పురోగతి కనిపించడం లేదన్నారు. ఇప్పటివరకు 52శాతం మేరకు పనులు పూర్తయ్యాయని, మిగిలిన 48 శాతం పనులను వచ్చే ఐదు నెలల కాలంలో పూర్తిచేస్తామని నిర్మాణం చేపట్టిన ఎవెక్సా కార్పొరేషన్ ప్రతినిధి అప్పారావు వివరించారు. సమావేశంలో కన్సల్టెంగ్ సంస్థ టీమ్ లీడర్ బాపన్నశెట్టి, జాతీయ రహదారుల సంస్థ ఇఇ ఇ.శ్రీనివాసరావు, రోడ్లు భవనాలశాఖ ఇఇ బాలకృష్ణ, డిఇ కె.వి.నరసింహారావు, ఎఇ మురళీబాబు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పన వేగవంతం

సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ పనులపై ఉన్నతవిద్య ముఖ్య కార్యదర్శి సమీక్ష

ప్రజాశక్తి-విజయనగరం కోట

మెంటాడ మండలం చిన్నమేడపల్లి, దత్తి రాజేరు మండలం మర్రివలస గ్రామాల వద్ద నిర్మించనున్న సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీకి సంబంధించిన మౌలిక వసతులను వేగవంతం చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. గురువారం రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి సౌరవ్ గౌర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ట్రైబల్ యూనివర్సిటీ పనులపై సమీక్షించారు. వచ్చే మార్చి నాటికి అకడమిక్ బ్లాక్స్, హాస్టల్స్ ప్రారంభం కావాలని, ఆ మేరకు జిల్లా యంత్రాంగం పనులు చేపట్టాలని సూచించారు. తన ఛాంబర్ నుండి పాల్గొన్న కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 33 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి, విద్యుత్ సరఫరాకు 3.6కోట్ల రూపాయలు మంజూరు చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. నీటి సరఫరా కోసం రూ.4 కోట్లు మంజూరు చేయాలని, ఇప్పటికే రూ.3కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని వాటికి బిల్లులు చెల్లించాల్సి ఉందని తెలిపారపు. 6 లైన్ సి సి రోడ్ భూ సేకరణ కోసం రూ.2.6 కోట్లు కావాలని తెలిపారు. అనంతరం మౌలిక వసతులకు అవసరమగు నిధుల కోసం డిఇ లేఖ తయారు చేయాలని డిఆర్ఓ అనితకు కలెక్టర్ తెలిపారు. కాన్ఫరెన్స్ లో ట్రైబల్ యూనివర్సిటీ విసి ఆచార్య వి.కట్టమణి వర్చువల్‌గా పాల్గొన్నారు. కలెక్టర్ ఛాంబర్ నుండి డిఆర్ఓ అనిత, విద్యుత్ శాఖ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇలు లక్ష్మణరావు, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంను సిద్ధం చేయాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

స్థానిక విజ్జీ స్టేడియంలో సిపిడబ్ల్యూ పథకం కింద సుమారు రూ.6కోట్లతో నిర్మించిన బహుళ ప్రయోజన ఇండోర్ స్టేడియంను త్వరగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఇండోర్ స్టేడియం నిర్మాణంపై కలెక్టర్ తమ ఛాంబర్‌లో గురువారం సమీక్షించారు. దీని నిర్మాణం దాదాపు పూర్తి అయ్యిందని, సుమారు రూ.10 లక్షలతో చిన్నచిన్న మరమ్మతులు పూర్తిచేయాల్సి ఉందని డిఎస్‌డిఒ వెంకటేశ్వర్రావు తెలిపారు., మరమ్మతులకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని, అమ్మవారి పండగ నాటికి స్టేడియంను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సుమారు రూ.20లక్షల బిల్లుల మంజూరు కోసం శాప్‌కు రాయాలని సూచించారు. స్టేడియం వద్ద వెంటనే బోరు తవ్వించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా క్రీడాధికారి వెంకటేశ్వర్రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఉమాశంకర్, సిపిడబ్ల్యూ జెఇ శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈ విద్యా సంవత్సరంలో డిసెంబర్ 8న జరుగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్)కు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిఇఒ ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్‌సైట్ www.bse.ap.gov.inలో సెప్టెంబర్ 6లోగా దరఖాస్తు చేయాలని తెలిపారు. నమోదు చేసే సమయంలో విద్యార్థి ఆధార్ కార్డులో ఉన్న విధంగానే విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 8వ తరగతి చదువుచూ, కుటుంబ సంవత్సర ఆదాయం రూ.3,50,000 లోపు ఉన్న విద్యార్థులు అందరూ ఈ పరీక్ష రాసేందుకు అర్హులని తెలిపారు. పరీక్ష రుసుం ఒసి, బిసి విద్యార్థులకు రూ.100, ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు రూ.50 ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఇచ్చిన ఎస్‌బిఐ లింకు ద్వారా మాత్రమే చెల్లించాలని తెలిపారు.

యువజన ఉత్సవాలకు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం కోట

జిల్లా స్థాయి యువజనోత్సవాలు సెప్టెంబర్‌లో నిర్వహించనున్నట్లు సెట్విజ్ సిఇఒ బి.రామగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా పలు అంశాలలో పోటీలు జరుగుతాయని, ఆసక్తి గల యువతీ యువకులు (15-29 వయస్సు) సంబంధిత పోటీల్లో పాల్గొనేందుకు సన్నద్ధం కావాలని తెలిపారు. నేపథ్య పోటీలు థీమ్, సాంస్కృతిక విభాగంలో జానపద నృత్యాలు (బందం), జానపద గీతాలు (బృందం), జానపద నృత్యాలు (సోలో), జానపద గీతాలు (సోలో). జీవిత నైపుణ్య విభాగంలో కవిత్వం, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, డిక్లమేషన్ (ప్రకటన), యువ కృతి విభాగంలో హస్త కళలు, చేనేత వస్త్రాలు, వ్యవసాయ ఉత్పత్తులు ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించనున్నట్లు సిఇఒ తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు రాష్ట్రస్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటారని, రాష్ట్ర స్థాయి విజేతలు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ 9849913080 లేదా 8247554334 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

పోరాట విజయం

- అక్రమ వాటర్ ప్లాంట్ల కరెంట్ కట్‌కు కలెక్టర్ ఆదేశం
- పట్టణ పౌర సంక్షేమ సంఘం హర్షం

అక్రమ వాటర్‌ప్లాంట్ల జాబితాను ప్రదర్శిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

జిల్లాలోనూ, నగరంలోను అక్రమ వాటర్ ప్లాంట్లను మూసివేయాలని గత రెండేళ్లుగా పట్టణ పౌర సంక్షేమ సంఘం చేపట్టిన పోరాటం విజయం సాధించింది. ఫలితంగా అక్రమ వాటర్ ప్లాంట్ లకు కరెంట్ కట్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆదేశాలు జారీ చేయడం పోరాట విజయమని పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శంకరరావు, ఉపాధ్యక్షులు యుఎస్ రవికుమార్ అన్నారు. గురువారం స్థానిక ఎల్‌బిజి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత రెండేళ్లుగా జిల్లాలోని అక్రమ వాటర్ ప్లాంట్లపై పోరాడుతున్నామని అన్నారు. ఈనేపథ్యంలో నగరంలోగల 51 వాటర్ ప్లాంట్లకు గాను 40 అక్రమ ప్లాంట్లకు విద్యుత్తు కట్ చేయాలని విద్యుత్తుశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలిచ్చారని తెలిపారు. అయ్యప్పనగర్‌లో అక్రమ వాటర్ ప్లాంట్ కోసం పోరాటం చేస్తే తమపై అనేక ఆరోపణలు చేయడంతో పాటు అట్రాసిటి కేసు కూడా నమోదు చేశారని తెలిపారు. దళిత కులానికి సంబంధం లేని అంశంలో కావాలనే దళిత సంఘాలు నాయకులు తమపై లేనిపోని ఆరోపణలు చేశారని అన్నారు. స్వాతి వాటర్ ప్లాంట్ పూసర్ల మధు అనే వ్యక్తిది అని జిల్లా అధికారులు రుజువు చేశారని, దళిత మహిళా ఆత్మ గౌరవం పోరాటం అని చెప్పిన దళిత సంఘాలు నాయకులు ఇప్పుడు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. అయ్యప్పనగర్‌లో గత 15 ఏళ్లుగా ఉన్న స్వాతి ప్యూర్‌ఫై ప్లాంట్ వల్ల కాలనీ వాసులకు నీటి సమస్య ఎక్కువైంది కాబట్టే అధికారుల దష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈనేపథ్యంలో దళిత సంఘం నాయకులు తప్పుడు మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ వాటర్ ప్లాంట్‌లపైనే తమ పోరాటం తప్ప వ్యక్తులపై కాదని అన్నారు. సమావేశంలో సంఘం నాయకులు రంభ.శ్రీనివాసరావు, సుధీర్ పాల్గొన్నారు.

108 సిబ్బందికి శిక్షణ

విజయనగరం కోట : జిల్లా సర్వజన ఆసుపత్రి ఆవరణ లో 108 సిబ్బందికి గత రెండురోజులుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఎఇఎంఎస్108 సంస్థలో పనిచేస్తున్న సిబ్బందికి నూతన పోకడలకు అనుగుణంగా జిల్లా మేనేజర్ నాజీర్ హుస్సేన్ సమక్షంలో విజయనగరం , బొబ్బిలి డివిజన్‌ల ఒఇలు ఉపేంద్ర, సాయిషణ్ముఖ్ పర్యవేక్షణలో ఒజెటి అలుబిల్లి శ్రీనివాసరావు పలు అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణకు 47 మంది హాజరయ్యారు.

డిఐపిఆర్ఓ నూతన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరం కోట

జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ నూతన కార్యాలయాన్ని కలెక్టరేట్ ప్రాంగణంలో, కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురువారం ప్రారంభించారు. ఇప్పటివరకు కలెక్టరేట్ మేడపై ఉన్న డిపిఆర్ఒ కార్యాలయం, కింది అంతస్థులోని పాత ట్రెజరీ కార్యాలయం వద్దకు మార్పు చేశారు. ఆధునీకరించిన ఈ భవనాలను జిల్లా కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డిఆర్ఓ ఎస్‌డి అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి డి.రమేష్ మాట్లాడుతూ, అన్ని వసతులతో అందరికీ అందుబాటులో, సౌకర్యవంతంగా ఉంటుందన్న ఉద్దేశంతో, తమ కార్యాలయాన్ని మేడపైనుంచి కిందికి మార్చామని చెప్పారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ దేవ్ ప్రసాద్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాలకు విద్యుత్ కట్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఎపిఇపిడిసిఎల్ ఇఇ పి.హరి ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి, ఇండోర్ సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ పనుల నిమిత్తం ఎంజి రోడ్డు, కోట ప్రాంతం, మూడు లాంతర్లు జంక్షన్, ఎం.జి రోడ్డు, కోరాడ వీధి, జిడ్డువారి వీధి, సింహాచలం మేడ, లెంక వీధి మరియు పరిసర ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు 11కెవి దాసన్నపేట టౌన్ ఫీడర్ మీద చెట్లు కొమ్మలను తొలగించే క్రమంలో దాసన్నపేట, రైతుబజార్, గెడ్డవీధి, గుమ్చి, అయ్యకోనేరు గట్టు, శంకరమఠం రోడ్డు, తురకలచెరువు, గాయత్రి ఆసుపత్రి తదితర ప్రాంతాలకు విద్యుత్తు ఉందని తెలిపారు. ఉదయం 8 నుండి 12గంటల పావని నగర్ ,అరుంధతి నగర్ , కాంబోయి వీధి, రెల్లివీధి ,గణేష్ కోవెల రోడ్, హోటల్ షాలిమార్ వెనుక ,హొటల్ షాలిమార్ వెనుక వీధి తదితర ప్రాంతాలకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని తెలిపారు. విజయనగరం మండలంలో చిక్కలపేట, కోరాడపేట, గుండాలపేట, కొత్తకాపుపేట, కెవిఆర్ ఎస్టేట్, గొల్లలపేట,అంబటివలస, రీమాపేటలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలు వరకు చాకలిపేట 11 కెవి సబ్ స్టేషన్ పనులు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

రైల్వేగేటు వద్ద నిలిచిన గూడ్స్

రాకపోకలకు ఇబ్బందులు పడ్డ ప్రజలు

ప్రజాశక్తి-శృంగవరపుకోట

పట్టణంలోని పుణ్యగిరికి వెళ్లే రహదారిలో గల రైల్వే గేటు వద్ద గూడ్స్ రైలు సాంకేతిక కారణాల వల్ల గురువారం సుమారు రెండు గంటల పాటు నిలిచిపోయింది. దీంతో అటుగా రాకపోకలు సాగించే వారు ట్రాక్ దాటడానికి ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం మూడున్నర సమయంలో ఈ సంఘటన జరగడం, దీనికి తోడు వర్షం పడడంతో స్కూలు పిల్లలు, కళాశాల విద్యార్థులు, వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సుమారు రెండుగంటల అనంతరం అధికారులు రైలును పునరుద్ధరించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. తరచూ ఈ మార్గం చాలా రద్దీగా ఉంటుంది. పుణ్యగిరి, బర్మా కాలనీ, రేగ పుణ్యగిరి గ్రామం, జిల్లాలోనే రెండో అతి పెద్దదైన జగనన్న కాలనీలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన రోడ్డు మార్గం. ఈ నేపథ్యంలో రైల్వే గేటు సమస్యను పరిష్కరించడానికి ఫ్లై ఓవర్ బ్రిడ్జి లేదా రైల్వే అండర్ బ్రిడ్జి గాని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

గూడ్స్ రైలు కింద దూరి ట్రాక్ దాటుతున్న విద్యార్థులు

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2024కు ఈనెల 28 లోగా ప్రతిపాదనలు పంపించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ డైట్ ఇతర యాజమాన్యాల కింద (ప్రయివేటు యాజమాన్యాలు మినహా) పనిచేస్తున్న 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉపాధ్యాయులంతా ఈ అవార్డుకు అర్హులని పేర్కొన్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఈ నెల 22 నుంచి 28 లోగా ప్రతిపాదనలు పంపించాలని ఆయన సూచించారు.

కార్పొరేషన్ అధికారుల పర్యటన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలోని 5వ డివిజన్ 6వ నెంబర్ సచివాలయం ప్రాంతంలో గురువారం కమిషనర్ ఎంఎం నాయుడు, పలువురు అధికారులు పర్యటించారు. ద్వారకానగర్, బాబా మెట్ట, శివపంచాయతీ ఆలయం తదితర ప్రాంతాలలో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాలలో ఏర్పాటు అయిన సిసి రోడ్ల పరిధిలో కాలువలు సరిగా లేవని ప్రజలు అధికారుల దృష్టికి తెచ్చారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. కళ్యాణ భారతి బాలికల పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, ఇఇ కె.శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ గాదం మురళి, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

కళాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి

కళలను కాపాడుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-విజయనగరంకోట

జానపద కలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎమ్మెల్యే పి.అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. ప్రపంచ జానపద కళల దినోత్సవ సందర్భంగా గురువారం నగరంలోని రాగ సుధా రంగస్థలం, సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కళలకు పుట్టినిల్లు విజయనగరమని, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. అఖిల భారత కళారంగం వ్యవస్థాపక అధ్యక్షులు మాడుగుల సుధీర్ మాట్లాడుతూ 64 కళల్లో జానపదం ఒకటన్నారు. రంగస్థలం నాటకాలు అనేవి మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే ప్రదర్శిస్తారని, జానపదం అనేది ప్రపంచంలో ఉన్న అన్ని దేశాల్లోనూ ఉందని అన్నారు. జానపద కలలను రక్షించు కోవలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అనంతరం జానపద, శాస్త్రీయ నృత్యాలు, డప్పుల పాటలు, తప్పెటగుళ్ళ, జముకుల పాటలు, దశావతారాలు, మ్యాజిక్ షో తదితర కార్యక్రమాలు రక్తి కట్టించాయి. రాగ సుధా సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రేఖాన సుధాకర్, కార్యదర్శి పడాల కొండబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

చీరలు పంపిణీ

ప్రశాంతినగర్‌లో ముత్యాలమ్మతల్లి పండగ సందర్భంగా ఎమ్మెల్యే పి.అదితి విజయలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం జమ్ము ప్రాంతంలో గల వెంకటేశ్వర స్వామి ఆరాధన ఉత్సవాల సందర్భంగా వంద మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

ముఖ్యమంత్రిని కలిసిన కర్రోతు బ్రదర్స్



కర్రోతు బ్రదర్స్‌తో మాట్లాడుతున్న సిఎం

భోగాపురం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు, భోగాపురం టిడిపి అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ గురువారం కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిశారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని కోరారు. నామినేటెడ్ పదవుల భర్తీ చేస్తున్నందున తనకు అవకాశం ఇవ్వాలని కర్రోతు సత్యనారాయణ చంద్రబాబుకు వివరించినట్లు తెలిసింది. కాంగ్రెస్ కంచుకోట అయిన భోగాపురం మండలంలో పార్టీని నిలబెట్టుకుంటూ వచ్చానని తనకు అవకాశం కల్పించాలని కోరినట్లు సమాచారం. కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ కోసం చేసిన సేవలను బయోడేటా రూపంలో ఆయనకు వివరించారు. వీరితో పాటు పాలమెంటు తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు ఉన్నారు.

కొవ్వొత్తులతో నిరసన

బొబ్బిలి : కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై జరిగిన హత్యాచారానికి వ్యతిరేకంగా గురువారం సాయంత్రం స్థానిక ఎన్‌టిఆర్ బొమ్మ వద్ద కొవ్వొత్తులతో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గోపాలం, అంగన్వాడీ యూనియన్ నాయకులు కామేశ్వరి, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పెరుమాళి పాఠశాల ఆకస్మిక తనిఖీ

తెర్లాం: మండలంలోని పెరుమాళి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను డిప్యూటీ డిఇఒ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లల హాజరు పట్టిక, పాఠశాల పరిసర ప్రాంతాల పరిశుభ్రత, విద్యా ప్రమాణాలు, రికార్డులు పరిశీలించారు.

బాధితుడ్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కొత్తవలస: విశాఖపట్నం ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో గాయపడ్డ ఎలికోట గ్రామానికి చెందిన బాధితుడు పసుపురెడ్డి జగదీష్(39)ని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి గురువారం విశాఖలోని మెడికవర్ ఆసుపత్రిలో గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, మాజీ ఎంపిపిటిసి మళ్ల రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ సంపం సతీష్, క్లస్టర్ ఇంచార్జ్ ఇందుకూరి శ్రీనురాజు, శ్రీను, టిడిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

నగర పంచాయతీ కమిషనర్ బదిలీ

నెల్లిమర్ల: నగర పంచాయతీ కమిషనర్ గురువారం బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేసిన కమిషనర్ పి. బాలాజీ ప్రసాద్‌ను శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేస్తు పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

వంగర: మండలంలోని అరసాడలో గురువారం బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం గొట్ట మంగళాపురం గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలికను అరసాడ గ్రామం ఓ యువకుడికి ఇచ్చి వివాహం చేసే క్రమంలో సమాచారం అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చౌదరి సన్యాసమ్మ, హెడ్ కానిస్టేబుల్ వావిలపల్లి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి వేణు, విఆర్‌ఒ ఈశ్వరరావు తదితరులు వివాహం జరిగే ప్రదేశానికి వెళ్లి వివాహాన్ని నిలుపుదల చేశారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఇరువురి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం ఎస్ఐ శంకర్ ఇరువురి తల్లిదండ్రులను పోలీసు స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

ఎట్టకేలకు హెచ్చరిక బోర్డు ఏర్పాటు

వేపాడ: మండలంలోని వావిలపాడు రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబరు 152లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. తహశీల్దార్ డి సన్యాసినాయుడు ఆదేశాల మేరకు గ్రామ రెవెన్యూ అధికారి ప్రసాద్ ఆ భూముల్లో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ

బొండపల్లి: మండల కేంద్రంలో గురువారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారులు ఎల్ సత్యనారాయణ, జి.సమీర మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సురక్షితం కాని లైంగిక సంబంధాలు, అరక్షిత సిరంజీలు, సూదులు, సురక్షితం కాని రక్త మార్పిడి వల్ల వ్యాపిస్తుందన్నారు. హెచ్‌ఐవి వ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధి గ్రస్థుల పట్ల వివక్షత, చిన్నచూపు లేకుండా సమాజంలో కలిసి జీవించాలని సూచించారు. సుఖ వ్యాధులు, టిబి వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ ఎస్‌ఎ భాషా, పిహెచ్‌ఎన్ రోజా రమణి, ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మి, ఎఎన్‌ఎం బీనా, లింక్ వర్కర్ సత్యవతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

730 పశువులకు టీకాలు

మెరక ముడిదాం: మండలంలోని కొర్లాం, కొత్త కర్ర, కుంచుగమదాం, సిరియాల పేట పలు గ్రామాలలో గురువారం సుమారు 730 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశామని పశువైద్యాధికారి సి.హెచ్ హైమావతి తెలిపారు. ఈ టీకాలు వల్ల పశువులు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పాలు దిగుబడి ఎక్కువగా వస్తుందని ఆమె చెప్పారు. మండలంలోని రైతులు అందరు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఏడి రామ్ ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

భద్రతా ప్రమాణాల లోపంతోనే ప్రమాదం

బొబ్బిలి: భద్రతా ప్రమాణాలు లోపంతోనే అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో ప్రమాదం జరిగిందని పట్టణ కళాసీ సంఘం అధ్యక్షులు బి.అప్పలస్వామి అన్నారు. ప్రమాదంలో మరణించిన, గాయపడిన వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ గురువారం ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పూర్తిగా పాటించడం లేదన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో జరుగుతున్న ప్రమాదాలలో కార్మికులు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన కార్మిక కుటుంబాలకు ఒకొక్కరికి రూ. కోటి, గాయపడిన ఒకొక్కరికి రూ.50లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కళాసీ సంఘం సహాయ కార్యదర్శి వై. అప్పారావు, ఉపాధ్యక్షులు పి. అప్పారావు కళాశీ సంఘం కమిటీ సభ్యులు పి.రామకృష్ణ, గోపి, సింహాద్రి, నారాయణ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బానాది పాఠశాల పరిశీలన

ప్రజాశక్తి - వేపాడ

మండలంలోని బానాది ఎంపియుపిఎస్ పాఠశాలను ఎంఇఒ జి.జగదీశ్వరరావు గురువారం పరిశీలించారు. విద్యార్థులు ప్రార్థన రాగయుక్తంగా, లయబద్ధంగా ఆలపించాలని తెలిపారు. టాయిలెట్స్‌ను రోజులో నాలుగు సార్లు శుభ్రపరచాలని సూచించారు. చక్కని టిఎల్ఎంతో మంచి గోడ పత్రికలతో పాఠశాల నిర్వహణకు సంబంధించిన టైం టేబుల్స్ ఆకర్షణంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల డైరీలు, లెసన్ ప్లాన్లు పరిశీలించారు. నాలుగో తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ చతుర్విధ ప్రక్రియలను పరిశీలించారు. ఒకటి రెండు తరగతులకు అంకెలు సరళ పదాలు, ఇంగ్లీషు అక్షరాలు మొదలగునవి వర్క్ బుక్స్‌ను చూశారు. ఆయన వెంట పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

మరుగుదొడ్ల ఫొటోలు తీయమనడం సరికాదు

ప్రజాశక్తి - కొత్తవలస

పాఠశాల విద్యాకమిటి సభ్యులను మరుగుదొడ్లు ఫోటోలు తీయమనడం ఎంతవరకు సమంజసమని యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు సి.హెచ్. నిర్మలదేవి, జి. విజయగౌరి ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ప్రభుత్వం ఇటీవల మరుగుదొడ్ల ఫోటో తీసి అప్లోడ్ చేసే బాధ్యతల నుంచి ఉపాధ్యాయులను తొలగించిందని ఇప్పుడు ఆ బాధ్యతలను రెండు రోజులు సచివాలయం సిబ్బంది, మరో రెండు రోజులు పాఠశాల విద్యా కమిటీ సభ్యులకు అప్పగించడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. వాటి నుంచి విద్యా కమిటీ సభ్యులను తొలగించాలని కోరారు.

ఎరువుల కొరత ఉండదు : జెడి

ప్రజాశక్తి- డెంకాడ

ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎరువులు కొరత లేకుండా చూస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి రామారావు తెలిపారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఈ క్రాప్‌ను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1300 టన్నుల ఎరువులు తెప్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం 600 టన్నులు రోడ్డు మార్గం గుండా వస్తున్నాయన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ఎరువులు అందిస్తామన్నారు. మిగిలిన 7 టన్నులు తర్వాత వస్తాయన్నారు. ఎరువులు గురించి రైతులు ఆందోళన చందనవసరం లేదన్నారు. కౌలు రైతులు ఈక్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. వారు పండించిన పంటను అమ్ముకోవడానికి, ఇతర పంట నష్టాలను పొందడానికి ఈక్రాప్ అవసరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి.నిర్మల, ఆర్‌బికె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఈ క్రాఫ్‌ను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలు పరిశీలన

శృంగవరపుకోట: మండలంలోని సొంత గౌరమ్మపేట యూనిట్ వినాయకపల్లి గ్రామంలో రీజనల్ కోఆర్డినేటర్ ప్రకాష్, స్టేట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో డేటా ప్యూరిఫికేషన్ గురించి ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు వివరించారు. రైతులు ఆచరిస్తున్న పద్ధతులు, నవధాన్యాలు సాగు, వరిలో లైన్ షోయింగ్, కాలిబాటలు, ద్రవ జీవామృతం పిచికారి, కషాయాలు, ద్రావణాలు పిచికారి రైతులకు తెలియజేశారు. వరిలో అజోల్ల వేయడం వల్ల మొక్కకు కావలసిన నత్రజని అందిస్తుందని పశువులకి దానగా వేయటం వల్ల పశువులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు పాల నిష్పత్తి వెన్న శాతం పెరుగుతుందని తెలిపారు. వరి గట్లపై పండ్ల జాతి, కూరగాయలు, మొక్కలు వేయడం వల్ల రైతులకు అదనంగా ఆదాయం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రవి, మాస్టర్ ట్రైనర్ కోటిబాబు, కృష్ణ, చరణ్, రామలక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను పెంచాలి

రామభద్రపురం: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన అమ్మకి ఒక మొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధిహామీ పథకం ఎపిఒ త్రినాధరావు కోరారు. మండల పరిధిలోని గొల్లలపేట గ్రామంలో గురువారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 28వ తేదీ వరకు గ్రామ పంచాయతీల్లో ఎక్కువ మొక్కలు నాటాలని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత కూడా ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఎకరానికి 70 మొక్కలు అందిస్తామని, 3 సంవత్సరాల్లో ఈ మొక్కల పెంపకానికి ఎకరాకు రూ.1.20 లక్షలు వస్తుందని తెలిపారు. శుక్రవారం అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ గ్రామ సభలో కొత్త పనులు గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇసి సత్యనారాయణ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

సంపూర్ణంగా తాగునీరివ్వండి

ప్రజాశక్తి- బొబ్బిలి

తాగునీరు సంపూర్ణంగా ఇవ్వాలని మున్సిపల్ అధికారులను ప్రజలు కోరారు. పట్టణంలోని మూడో వార్డులో గురువారం వార్డు సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి వార్డులో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంఘ వీధిలో ఎల్ఇడి లైట్లు కాలిపోవడంతో రాత్రి సమయాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు అనగా వెంటనే లైట్లు వేపించారు. చాకలి వీధికు సబ్ పైపులైన్ లేకపోవడంతో సక్రమంగా తాగునీరు అందడం లేదని, సబ్ లైన్ వేసి సంపూర్ణంగా తాగునీరు ఇవ్వాలని మహిళలు కోరారు. బండారువీధి, చాకలివీధి శివారులో మురుగునీరు సక్రమంగా వెళ్లడం లేదని, మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పౌష్టికాహారం సరఫరాపై ఆరా తీశారు.

వార్డు సందర్శన చేస్తున్న కమిషనర్ రామలక్ష్మి

ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలని అంగన్వాడీలను ఆదేశించారు. వార్డు సందర్శనలో వచ్చిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ రామలక్ష్మి హామీ ఇచ్చారు. ఆమెతో మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- బొబ్బిలి

సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీలక్ష్మి థియేటర్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే బేబినాయన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. రక్తదాతలను బేబినాయన అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుతున్న గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షులు ఎస్‌వి రమణమూర్తిను బేబినాయన సన్మానించారు.

శృంగవరపుకోట: మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా మండలంలోని తిమిడి గ్రామంలో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇందులో భాగంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వబ్బిన సత్తిబాబు కేక్ కట్ చేసి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. జనసేన నియోజకవర్గ నాయకులు వబ్బిన సన్యాసినాయుడు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్: స్థానిక ఎన్‌సిఎస్ థియేటర్‌లో జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు) ఆధ్వర్యాన జరిగిన జన్మదిన వేడుకల్లో

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బేబినాయన, అభిమానులు

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఆదాడ మోహనరావు. ఎస్.సుబ్రహ్మణ్యం, మాతా గాయత్రి, కొయ్యాన లక్ష్మణ్, లోపింటి కల్యాణ్, పాల్గొన్నారు.

మెగా సోల్జర్స్, చిరంజీవి యువత ఆధ్వర్యాన జిఎస్ఆర్ ఇంటర్నేషనల్‌లో పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. జనసేన నాయకులు గురాన అయ్యలు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గవర శంకరావు, రేవళ్ల పైడి నాయుడు ,ఎంటి రాజేష్, పిడుగు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు మహాజన సభ నిర్వహించండి

ప్రజాశక్తి - జామి

జిల్లాలోని సహకార రంగంలో కీలకమైన భీమసింగి సుగర్ ఫ్యాక్టరీని గత ప్రభుత్వం అనవసరంగా మూత వేసిందని ప్రస్తుతం ఫ్యాక్టరీ పరిస్థితి ఏమిటో రైతులకు, ప్రజలకు తెలియచెప్పేందుకు వెంటనే చెరకు రైతుల మహజన సభను ఏర్పాటు చేయాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి జాయింట్ కలెక్టర్, సుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్ సేతు మాధవన్‌ని జెసి కార్యాలయం కలసి వినతిపత్రం అందజేశారు. గురువారం జెసితో సమావేశమై ఫ్యాక్టరీ పరిస్థితి పై చర్చించిన అనంతరం భీశెట్టి విలేకరులతో మాట్లాడుతూ భీమసింగి సుగర్ ఫ్యాక్టరీకి రాష్ట్రంలో ఒక ప్రత్యేకత ఉందని, సక్రమంగా చెరకు గానుగ చేసే ఫ్యాక్టరీని మూసేసి రైతులు చెరకు పండించలే కపోతున్నారనే నెపం రైతులపై వేసేసారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏర్పడ్డ నూతన ప్రభుత్వంపై రైతులు, జిల్లా ప్రజలు ఫ్యాక్టరీని తెరిపిస్తారనే ఆశలు పెట్టుకున్నారని, టిడిపి నేతలు కూడా ఎన్నికల్లో అదే ప్రకటన చేసారని, ప్రభుత్వం రైతులకు, కార్మికులకు అన్యాయం చెయ్యకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జెసిని కలిసిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తాత్రాజు రాజారావు ఉన్నారు.

నిర్మాణంలో నాసిరకం మెటీరియల్

ప్రజాశక్తి- డెంకాడ

మండలంలోని పెద్ద తాడివాడ రెవెన్యూ పరిధిలో రాంపల్లి లక్ష్మీనాయుడు అపార్ట్‌మెంట్ నిర్మాణం కోసం సర్వే నెంబరు 106 గడ్డలో ఇసుకను వినియోగించేస్తున్నారని గ్రామానికి చెందిన పోరాడ వెంకటరమణ, మరికొంతమంది కలిసి గురువారం తహశీల్దార్ పద్మావతికి, ఎంపిడిఒ స్వరూపారానికి, ఎస్ఐ సన్యాసినాయుడుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సర్వేనెంబర్ 106 గెడ్డ పక్కన అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నారని ఆ గెడ్డలోని మట్టితో ఉన్న ఇసుకను పని మనుషులతో మోయించి నిర్మాణం కోసం వాడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమంగా గెడ్డలో మట్టి ఇసుకను వాడడమే కాకుండా అపార్ట్‌మెంట్ నిర్మాణం కోసం పనికిరాని మెటీరియల్‌తో పనులు చేస్తున్నాడన్నారు. ఇది భవిష్యత్తులో కూలిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. నాసిరకం మెటీరియల్‌తో నిర్మిస్తున్న లక్ష్మీనాయుడు పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన

డెంకాడ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు, గంజాయి పై స్థానిక పోలీసులు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భోగాపురం సిఐ రామకృష్ణ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు గంజాయి వంటి వాటి వినియోగం, రవాణా చట్ట వ్యతిరేకమని వాటిని వినియోగించిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు పోక్సో చట్టం పైన న్యూ క్రిమినల్ లాస్, రోడ్డు ప్రమాదాలపై ముందస్తు జాగ్రత్తలు గురించి మైనర్లు డ్రైవింగ్ నిషేధం వంటి పలు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తప్పుడు మార్గంలో ప్రయాణించి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ సన్యాసినాయుడు, కాలేజీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతుల రుణ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

ప్రజాశక్తి - భోగాపురం

కౌలు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన రుణాల లక్ష్యాన్ని పూర్తిచేయాలని తహశీల్దార్ ఎం.సురేష్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ వ్యవసాయ అసిస్టెంట్లు, ఉద్యానవన శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులతో గురువారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కౌలు రైతులకు రూ.2.26 కోట్లు రుణాలు అందజేయాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టిందన్నారు. ఇప్పటికే వివిధ బ్యాంకుల ద్వారా రూ.70 లక్షలు రుణాలు అందజేశామని అందుకు జిల్లాలోనే మొదటి స్థానంలో ఉన్నామని చెప్పారు. జూన్ నెల నుంచి ఇప్పటి వరకు 386 మంది కౌలు రైతులకు కార్డులు అందజేశామన్నారు. రీ సర్వే చేసిన గ్రామాల్లో జాయింట్ ఎల్పియమ్‌లను గుర్తించి వాటిని వేరు చేయాలని విఆర్వోలకు ఆదేశించారు. ఎఒ హరికృష్ణ మాట్లాడుతూ మండలంలోని 5వేల ఎకరాలకు గాను వెయ్యి ఎకరాల్లో ఇ-పంట నమోదు చేశామని చెప్పారు. ఈ సమావేశంలో ఉద్యానవన శాఖ అధికారి జోత్స్న పాల్గొన్నారు

చెరువు కాదు..రోడ్డే

కింద ఫొటోలో కనిపిస్తుంది చెరువు అనుకుంటే తప్పులో అడుగు వేసినట్లే. ఇది పాత బొబ్బిలి రోడ్డు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరదనీరు రోడ్డుపైకి రావడంతో చెరువును తలపిస్తుంది. దీంతో రాకపోకలకు విద్యార్థులు, వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజాశక్తి- బొబ్బిలి

నాలుగు గేట్లు ఎత్తివేత

ప్రజాశక్తి - వంగర

గొర్లె శ్రీరాములునాయుడు మడ్డువలస ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి 7180 క్యూ సెక్కుల నీటిని దిగువకు విడిచి పెడుతున్నామని, కుడి ఎడమ కాలువల ద్వారా మరో 660 క్యూ సెక్కుల నీరు ప్రాజెక్ట్ ఆయికట్టుకు వెళుతుందని ప్రాజెక్టు ఎఇ కె. నితిన్ కుమార్ గురువారం తెలిపారు. సువర్ణముఖి, వేగావతి నదుల నుంచి 4601 క్యూ సెక్కుల నీటిని ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుందని అన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి లెవెల్ నీటిమట్టం 65 మీటర్లు కాగా, ప్రస్తుతం ప్రాజెక్టులో 64.65 లెవెల్ నీటిమట్టం నమోదయినట్లు ఆయన వెల్లడించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి- బొబ్బిలి

స్థానిక ప్రభుత్వ ఐటిఐలో పిఎంకెవివై పథకం కింద వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ జివి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణత, ఫెయిల్ అయిన విద్యార్థులకు మూడు నెలలు టెక్నికల్ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు బస్ పాస్ సౌకర్యం ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ ఐటిఐను సంప్రదించాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి- బొండపల్లి

వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ యు. మహేష్ కోరారు. గురువారం స్థానిక పోలీష్ స్టేషన్ సమీపంలో గల 26వ జాతీయ రహదారి వద్ద ఆయన వాహన తనిఖీలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షితమైన ప్రయాణం కోసం ప్రతి ఒక్క వాహన దారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుందని ఈ వాస్తవాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని కోరారు. నిర్లక్ష్యం అనేది చాలా ప్రమాదకరమని అందుచేత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని చెప్పారు. వాహన తనిఖీలను చేసేటప్పుడు మోటార్ వాహన చట్టం నిబంధనలని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి- బొబ్బిలి

స్థానిక కంచరవీధికి చెందిన పి.దుర్గాప్రసాద్ (17) విద్యుదాఘాతంతో గురువారం మృతి చెందాడు. ఇంటిలో ఉన్న బాత్ రూమ్‌లో ఉదయం 5.45 గంటల సమయంలో స్నానం చేసేందుకు వెళ్లగా బాత్ రూమ్‌ను ఆనుకుని ఉన్న ఐరన్ రాడ్ ముట్టుకున్నాడు. ఐరన్ రాడ్డుకు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. యువకుడు కేకలు వేయడంతో విద్యుత్ మెయిన్ స్విచ్చాఫ్ చేసి దుర్గాప్రసాద్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధృవీకరించడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. దుర్గాప్రసాద్ మృతదేహాన్ని ఎమ్మెల్యే బేబినాయన సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పట్టణ సిఐ కె.సతీష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ ఆత్మహత్య

బొబ్బిలి: మండలంలోని విజయపురి గ్రామానికి చెందిన మహిళ ఎల్.జె గౌరవమ్మ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీహరి తెలిపారు. ఈనెల 17న గౌరవమ్మ భర్తతో కలిసి మద్యం తాగింది. మద్యం ఇంకా కావాలని గౌరవమ్మ అడగడంతో భర్త మండలించడం వల్ల అదేరోజు రాత్రి 11గంటల సమయంలో మిరపతోట కోసం ఇంటిలో ఉంచిన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. వెంటనే గుర్తించిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స చేసిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం విజయనగరం మహారాజ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించడంతో కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. భర్త పిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీహరి చెప్పారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT VIZIANAGARAM.
O.S. No. 97/2023

BETWEEN:
MAHADASU VENKATA RAO, ...Plaintiff
AND:
Rangala Satish Kumar and 3 other...Defendants

Notice to the Defendant-1:
Rangala Satish Kumar, S/o Ratna Kumar, Kothavalasa Village&Mandal, Vizianagaram District.

Hg. Date:04-09-2024

పైన తెలిపిన కేసులో వాది మీపై దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో Interlocutory Applications I.A.No. 692/2023 & I.A. No.693/2023 కూడా దాఖలు చేసియున్నారు. సదరు కేసులో, మరియు I.A.ల లోను పైకోర్టు వారి నుండి డిఫెండెంట్-1 అయిన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను మీరు తీసుకోనందున మీకు సమన్లు నిమిత్తము శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము పై నెంబర్ కేసు మరియు I.A.ల లోను తే04-09-2024దిన వాయిదా వున్నదని ఈ పత్రికముఖంగా తెలియపరుస్తూ సదరు తేది అనగా **తే 04-09-2024 దిన ఉదయం గం॥10.30 నిమిషాలకు** మీరు కానీ లేదా మీ తరపున వకీలు గారి ద్వారా కానీ పైకోర్టులో ప్రత్యక్షంగా హాజరు అయి మీ తరపున వాదనలు విన్నవించుకోవలెను. లేని యెడల పైన తెలిపిన కేసులో మీ పరోక్షమున విచారించి తీర్మాణించెదరని శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము ఈప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

//BY THE ORDER OF THE HONOURABLE COURT//

ఇట్లు
Ch. ప్రవీణ్ రాజు,
ప్లయింటిఫ్ తరపున న్యాయవాది,
విజయనగరం. Cell: 99668 96047

IN THE HONOURABLE COURT OF THE JUDGE FAMILY COURT CUM. IIIRD Addl. DISTRICT JUDGE VIZIANAGARAM.
I.A.NO. 176/2024 I.A.NO.177/2024 I.A.NO. 178/2024 F.D.I.A NO.1/2022 O.S.NO.71/2014

Between :
Smt. Balla Punyavathi ....Petitioner
And :
Sri Ugiri Umamaheswari and others ......Respondents

Notice to Respondent No.6

రెస్పాండెంటు నెం.6.: ఉగిరి శ్రీనువాసరావు, S/o రాములు, వ.నెం. 1-107, సంగం గ్రామం, వంగర మండలం, విజయనగరం జిల్లా.

పై పిటిషనర్, పైన తెలిపిన రెస్పాండెంట్స్‌పై, పైన పేర్కొన్న దావా వేసి మరియు F.D.I.A. No.1/2022లో రెస్పాండెంట్ నెం-4 మరణించినందున సదరు రెస్పాండెంట్ నెం-4కు మీరు లీగల్ హెయిర్‌గా చేర్చినారు. సదరు పిటిషన్స్‌లో మీ యొక్క హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారి నుండి అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం పై నెంబర్ల I.A.లలో తే 6-09-2024దీన వాయిదా ఉన్నదని ఈ పత్రికాముఖంగా తెలియపరుస్తూ సదరు **తే 6-09-2024దీన ఉదయం గం॥ 10-30 ని॥లకు** మీరుగాని లేదా మీ తరపున వకీలు ద్వారా గాని పై కోర్టులో ప్రత్యక్షంగా హాజరు అయి మీ తరపున వాదనలు విన్నవించుకోవలెను. లేని ఎడల పై తెలిపిన కేసులో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇట్లు
మావూరి శంకరరావు
పిటిషనర్ తరపు న్యాయవాది,
నెల్లిమర్ల, సెల్ : 630321626

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.
I.A.No. 667/2023 in I.A.No.49/2019 in O.S. No.138/2012

BETWEEN:
జిల్లుడుమూడి సత్యసాయిబాబా ....పిటీషనర్/ప్లయింటిఫ్
AND:
పేస శ్రీను మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్

నోటీసు రెస్పాండెంట్స్ నెంబర్ 11, ,12, 13, 14 & 15.

R11) చొల్లంగి ధనలక్ష్మి W/o లేటు సన్యాసిరావు, పెద్దపల్లివీధి, విజయనగరం టౌన్ మరియు జిల్లా.
R12) చొల్లంగి శంకరరావు, S/o లేటు సన్యాసిరావు, -Rest Ditto-
R13) చొల్లంగి రాజా, S/o లేటు సన్యాసిరావు, -Rest Ditto-
R14) కరణం ఈశ్వరమ్మ W/o త్రినాథరావు -Rest Ditto-
R15) సమేనా జయలక్ష్మి W/o రాములు, లింగంపర్తి గ్రామము, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా.

Hg. Date: 03-09-2024

పై పిటీషనర్ పై రెస్పాండెంట్స్ పై పైన పేర్కొన్న దావాలో పిటిషన్ వేసియున్నారు. సదరు పిటిషన్‌లో రెస్పాండెంట్ నెం.4 మరణించినారు. సదరు రెస్పాండెంట్ నెం.4 కు లీగల్ హెయిర్స్‌గా రెస్పాండెంట్ నెం.11, 12, 13, 14 మరియు 15 లను చేర్చినారు. సదరు పిటిషన్‌లో మీయొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టువారి నుండి అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తము శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము పైనెంబర్ కేసు తే 03-09-2024 దిన వాయిదా వున్నదని ఈ పత్రికముఖంగా తెలియపరుస్తూ సదరు తేది అనగా **తే 03-09-2024 దిన ఉదయం గం. 10.30 నిమిషాల**కు మీరు కానీ లేదా మీతరపున వకీలుగారి ద్వారాకానీ పైకోర్టులో ప్రత్యక్షంగా హాజరు అయి మీతరపున వాదనలు విన్నవించుకోవలెను. లేని యెడల పైన తెలిపిన కేసులో మీపరోక్షమున విచారించి తీర్మాణించెదరని శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము ఈప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

//BY THE ORDER OF THE HONOURABLE COURT //

ఇట్లు
B. శ్రీనివాస్ కుమార్,
పిటీషనరు తరపున న్యాయవాది,
విజయనగరం. Cell: 77804 09899.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.
I.A.No. 668/2023 in O.S. No.138/2012

BETWEEN:
జిల్లుడుమూడి సత్యసాయిబాబా ....పిటీషనర్/ప్లయింటిఫ్
AND:
పేస శ్రీను మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్

నోటీసు రెస్పాండెంట్స్ నెంబర్ 11, ,12, 13, 14 & 15.

R11) చొల్లంగి ధనలక్ష్మి W/o లేటు సన్యాసిరావు, పెద్దపల్లివీధి, విజయనగరం టౌన్ మరియు జిల్లా.
R12) చొల్లంగి శంకరరావు, S/o లేటు సన్యాసిరావు, -Rest Ditto-
R13) చొల్లంగి రాజా, S/o లేటు సన్యాసిరావు, -Rest Ditto-
R14) కరణం ఈశ్వరమ్మ W/o త్రినాథరావు -Rest Ditto-
R15) సమేనా జయలక్ష్మి W/o రాములు, లింగంపర్తి గ్రామము, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా.

Hg. Date: 03-09-2024

పై పిటీషనర్ పై రెస్పాండెంట్స్ పై పైన పేర్కొన్న దావాలో పిటిషన్ వేసియున్నారు. సదరు పిటిషన్‌లో రెస్పాండెంట్ నెం.4 మరణించినారు. సదరు రెస్పాండెంట్ నెం.4 కు లీగల్ హెయిర్స్‌గా రెస్పాండెంట్ నెం.11, 12, 13, 14 మరియు 15 లను చేర్చినారు. సదరు పిటిషన్‌లో మీయొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టువారి నుండి అనేక పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తము శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము పైనెంబర్ కేసు తే 03-09-2024 దిన వాయిదా వున్నదని ఈ పత్రికముఖంగా తెలియపరుస్తూ సదరు తేది అనగా **తే 03-09-2024 దిన ఉదయం గం. 10.30 నిమిషాల**కు మీరు కానీ లేదా మీతరపున వకీలుగారి ద్వారాకానీ పైకోర్టులో ప్రత్యక్షంగా హాజరు అయి మీతరపున వాదనలు విన్నవించుకోవలెను. లేని యెడల పైన తెలిపిన కేసులో మీపరోక్షమున విచారించి తీర్మాణించెదరని శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము ఈప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

//BY THE ORDER OF THE HONOURABLE COURT //

ఇట్లు
B. శ్రీనివాస్ కుమార్,
పిటీషనరు తరపున న్యాయవాది,
విజయనగరం. Cell: 77804 09899.

మహారాజశ్రీ విజయనగరం సీనియర్ సివిల్ జడ్జికోర్టు
I.P. 25/2023

Between:
నల్లి ప్రకాశ్ రావు ......వాది
And:
అడపాక రామకృష్ణ వగైరాలు ....ప్రతివాదులు
To

R1. అడపాక రామకృష్ణ S/o ఆదినారాయణ, వయస్సు 50సం॥, R/o ఇందిరా కోలనీ, నెల్లిమర్ల, విజయనగరం జిల్లా.
R2. అడపాక కర్ణ W/o రాంబాబు, వయస్సు 45సం॥, R/o S.C కోలనీ, రామతీర్థం జంక్షన్, నెల్లిమర్ల, విజయనగరం జిల్లా.
R3. నడిపేన నారాయణమూర్తి, వయస్సు 62సం॥, R/o M.R.O. ఆఫీస్ రోడ్డు, నెల్లిమర్ల, విజయనగరం జిల్లా.
R4. మండల అప్పలసూరి, వయస్సు 63సం॥, R/o ఇందిరా నగర్ కోలనీ, నెల్లిమర్ల, విజయనగరం జిల్లా.
R5. కె.నరేష్, S/o నరసరావు, ఆదినారాయణ, వయస్సు 43సం॥, R/o చిన్న మార్కెట్, విజయనగరం మండల, జిల్లా.
R6. కాల్ల ఆదినారాయణ, S/o అప్పలనర్సి, వయస్సు 43సం॥, R/o సముద్రపువీధి, జరజాపుపేట, నెల్లిమర్ల, విజయనగరం జిల్లా.
R7. మద్దిల సత్తిబాబు, S/o నరసయ్య, వయస్సు 33సం॥, R/o జరజాపుపేట, నెలిమర్ల, విజయనగరం జిల్లా.
R8. బెవర సూర్యనారాయణ, S/o సత్యం, వయస్సు 62సం॥, R/o జరజాపుపేట, నెలిమర్ల, విజయనగరం జిల్లా.
R9. SR అబ్బాస్, S/o ఆలి, వయస్సు 42సం॥, R/o పుతికపేట గ్రామం, (PO), నెలిమర్ల, విజయనగరం జిల్లా.
R10. పంకాన రాజీనాయుడు, S/o అప్పలనాయుడు, వయస్సు 40సం॥, R/o గుంపాము గ్రామం, నెలిమర్ల మండలం, విజయనగరం జిల్లా.
R11. తాడ్డి పైడినాయుడు, S/o తాతయ్యలు, వయస్సు 57సం॥, R/o గుంపాము గ్రామం, నెలిమర్ల మండలం, విజయనగరం జిల్లా.
R12. పి.శ్రీను, S/o గోపి, వయస్సు 45సం॥, R/o కలవచర్ల గ్రామం, గుర్ల మండలం, విజయనగరం జిల్లా.
R13. పి.ప్రసాద్, S/o ఆనంద్, వయస్సు 50సం॥, R/o పాలవలస గ్రామం, గుర్ల మండలం, విజయనగరం జిల్లా.
R14. పోలవరపు రామబాబు, S/o సత్యనారాయణ, వయస్సు 50సం॥, R/o గూడెం గ్రామం, గుర్ల మండలం, విజయనగరం జిల్లా.
R15. పి.సంతు, S/o పైడినాయుడు, వయస్సు 30సం॥, R/o గూడెం గ్రామం, గుర్ల మండలం, విజయనగరం జిల్లా.
R16. బూర్లె రమాదేవి, W/o రాంబాబు, వయస్సు 41సం॥, R/o గూడెం గ్రామం, గుర్ల మండలం, విజయనగరం జిల్లా.
R17. బూర్లె అప్పలనాయుడు, S/o లేటు వరహాలమ్మ, 60సం॥, R/o గూడెం గ్రామం, గుర్ల మండలం, విజయనగరం జిల్లా.
R18. ముప్పెన పైడిరాజు స్వామి, S/o వీరరాజు, 60సం॥, R/o గుజ్జంగివలస గ్రామం, గుర్ల మండలం, విజయనగరం జిల్లా.

పై నెంబరు గల కోర్టునందు వాది దావా నమోదు చేయగా శ్రీ కోర్టువారు వాదిని ఆర్డరు జారీ చేసినప్రకారం ఈ నోటీసు పంపించడం జరినది. ఈ దావ తేది 12-9-2024 వాయిదా కలదని ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టువారు ఆర్డరు ప్రకారం వ్రాసియున్నారు. కావున వాయిదా రోజున అనగా **తే 12-9-2024ది ఉదయం గం॥ 10-30ల**కు మీరు గాని, మీ న్యాయవాది గారి ద్వారాగాని పై కోర్టునకు హాజరై మీ వాదనను తెలియజేయవలెను. లేని యెడల శ్రీ కోర్టువారు మీకు పరోక్షంగా తీర్మానిందురని యిందుమూలంగా తెలియజేయడమైనది.

ఎల్.శంకరరావు
అడ్వకేట్, విజయనగరం,
సెల్: 9966565557